నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 03, జులై 2024




# థర్మల్ పవర్ స్టేషన్ స్క్రాప్ విక్రయాల్లో భారీ కుంభకోణం..

-రూ 2 వేల కోట్ల విలువ చేసే స్క్రాప్ ను రూ 430 కోట్ల కు విక్రయం

-అధికారులపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం



2 లో..

# అంగన్‌వాడీ టీచర్లపై ఆధిపత్యం ఆమెదే




-ఆయాలని అదుపులో పెట్టుకున్న సూపర్వైజర్

-ప్రజా ప్రతినిధి మందలించిన మారని వైనం

-రూమ్ రెంట్లో తనకు తప్పకుండ వాటా ఇవ్వాల్సిందే

-గాడి తప్పిన సూపర్వైజర్ని దారిలో పెట్టాలి అంటున్న ప్రజలు.

2 లో..

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్‌న్యూస్) - రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించడమే కాక అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుంది.

# బురదమయంగా పాల్వంచ బస్టాండ్

-భారీ వర్షాలతో ఇబ్బందులు



2 లో..

# యువ కెరటం సాయి "తేజం"

- మారుమూల గిరిజన గ్రామంలో పుట్టి అమెరికాలో ఎమ్మెస్ పూర్తి
- చదువుతోపాటు ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మందికి చేయూత
- సాయి తేజ పై 'సూర్య' ప్రత్యేక కథనం




2 లో..

# ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



3 లో..

# దారి దోపిడి దొంగలు



- ఆ నలుగురు దొంగలు ..?
-కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్
-దారిదొంగలు కాలనీలో మందు త్రాగిన సమాచారం

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ ) - లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిపై దారి దోపిడి జరిగిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం లో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఈ దారిదోపిడీ స్థానిక పోలీస్ స్టేషన్‌కి కూతవేటు దూరంలోనే జరగటం గమనర్హాహం.



2 లో..

# ధర్మల్ పవర్ స్టేషన్ స్క్రాప్ విక్రయాల్లో భారీ కుంభకోణం..

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ లో ఐదేళ్ల క్రితం మూసివేసి న కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్ పాత ప్లాంట్ స్క్రాప్ విక్రయాల్లో భారీ కుంభకోణం జరిగిందని కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్ట ర్ జితేష్ వి పాటిల్ తో కలిసి క ర్మాగారం నుంచి తరలించిన తుక్కుకు సంబంధించిన పలు కీలక ఫైళ్ళను పరిశీలించారు. సుమారు రూ 2 వేల కోట్ల విలువ చేసే స్క్రాప్ ను కేవలం రూ 430 కోట్ల కు విక్రయించడం వెన క మతలబు ఉందని ఫైర్ అయ్యా రు. కర్మాగారంలో విలువైన సామాగ్రిని సైతం తుక్కు కింద లెక్క కట్టి విక్రయించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనన్నా రు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో లక్షల కోట్ల రూపాయలు అప్పులు అయ్యాయని ప్రభుత్వం ఒకపక్క మొత్తుకుంటున్నా అధికారులు ప్రజాధనాన్ని తుక్కు రూపంలో గ త్త సంస్థలకు అప్పగించారని ఆరోపించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటి ల్ కు తెలియకుండానే పాత కలెక్టర్ అనుమతులు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక ప్రజాప్రతినిధిగా కుంభకో ణంపై విచారించే వరకు పనులు నిలిపివేయాలని కోరినా సంబంధిత యాజమాన్యం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులే ఇటువంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. కర్మాగారానికి సంబంధించి వేసిన అంచనాల్లో భారీగా అవకతవక లు జరిగాయని ఆయన ఫైర్ అయ్యారు. కేటీపీఎస్ పాత ప్లాంటు తుక్కు ఒప్పందాలకు సంబంధిం చిన అంశాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై త్వరలో నిర్వహించనున్న అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతానన్నారు. కర్మా గారం ఆవరణలో కనీసం మీడియాకు కూడా అనుమతి లేకుండా గుట్టు చప్పుడు కాకుండా సామాగ్రి ని ఎందుకు తరలించారని ఆయన ప్రశ్నించారు. మరో ఐదేళ్లపాటు కేటీపీఎస్ కర్మాగారాన్ని కూల్చివేయొద్దని నిబంధనలు ఉన్నా అధి కారులు ఏకపక్షంగా సొంత నిర్ణయాలతో కర్మాగారాన్ని కూల్చివే శారని పేర్కొన్నారు. కేటీపీఎస్ తుక్కు తరలింపులో అక్రమాలు జరిగాయనే సమాచారంతో తాను కేటీపీఎస్ ను సందర్శించి విచార ణ జరిపిన తర్వాతే మిగతా సామాగ్రిని తీసుకువెళ్లాలని సూచించిన సంబంధిత కంపెనీ సిబ్బంది స్పందించలేదని ఆరోపించారు.

## అంగన్వాడీ టీచర్లపై ఆధిపత్యం ఆమెదే

నూతన విద్యాచట్టానికి అనుగుణంగా ప్రాథమిక దశలోనే చిన్నారులకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ స్కూళ్లుగా మార్చేందుకు సిద్ధమైంది. ఈ కేంద్రల ద్వారా గర్భిణీ స్త్రీ, చిన్న పల్లలకి పౌష్టిక ఆహారం అందించి చక్కటి విద్య విధానం ఏర్పాటు చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో కొందరు సూపర్వైజర్‌లు మాత్రం వీటికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. టీచర్ల పై, ఆయాల పై సూపర్వైజర్ దురుసుగా ప్రవర్తిస్తూ తనకు నచ్చినట్టుగా ఉండాలి అంటూ హుకుం జారిచేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తన మాటకి ఎదురు చెప్పిన వారిని టార్గెట్‌గా చేసుకొని ఇబ్బందులకు గురించేస్తున్నారని, ఆయాలను తన చెప్పు చేతల్లో పెట్టుకొని టీచర్ పై నిఘా ఏర్పాటు చేసుకొని తమ తప్పు లేకున్నా తప్పు చేసారంటూ తమను పదే పదే మానసికం వేదిస్తున్నారని, తన విలాస వంతమైన కోరికలకు తమను బలి చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రల్లో సరైన సమయం లో జీతాలు రాక ఇబ్బంది పడుతుంటే తను మాత్రం ఖరీదైన చీరలు, వస్తువులు, బిర్యానీలు కావాలంటూ ఆర్డర్ వేయడం చేస్తున్నారన్నారని కొందరు తమ ఆవేదనని వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయం పై ఒక ప్రజా ప్రతినిధికి తమ సమస్యను తెలుపగా స్పందించి తమకు న్యాయం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ సూపర్వైజర్ కు ఫోన్ చేసి మందలించిన ఆ ప్రజా ప్రతినిధి మాటలను కూడా పెడచేవిన పెట్టారన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం రూమ్ కి సంబందించి నెల నెల అద్దెని జమ చేయడం జరుగుతుందని వాటి లో కూడా తనకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం రూమ్ కి అద్దె సుమారు రూ 4 వేలు విలువ ఉంటే తనకు రూ 1500 చెల్లించాలంటూ తనకు అనుయాయులుగా ఉన్న వారికీ మాత్రం రూ 1000 చెల్లించండి అని ఆర్డర్ వేస్తుందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం ఎంతో గొప్పగా అంగన్వాడీ అభివృద్ధికి కార్యక్రమాలు చేపడుతుంటే ఇలాంటి సూపర్వైజర్ల వలన టీచర్స్, ఆయాలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇలాంటి వారిపై సిడిపిఓ, పిడి, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి టీచర్లు, ఆయాలకి న్యాయం చేస్తూ క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తిస్తున్న సూపర్వైజర్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## యువ కెరటం సాయి "తేజం"



చంద్రుగొండ, సూర్య' (మేజర్ న్యూస్) – ఓ మారుమూల గిరిజన గ్రామంలో పుట్టిన గిరిజన బిడ్డ నేడు ఏడు ఖండాల అవతలికి వెళ్లి అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసి అక్కడి యూనివర్సిటీ నుంచి పట్టా అందుకున్న యువ తేజం బర్మావత్ సాయితేజ జాదవ్, సూర్య మేజర్ న్యూస్ లో ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీ వెంగళరావు కాలనీ.. ఇది మారుమూల గిరిజన గ్రామం ఇక్కడి నుండి అమెరికా వరకు ప్రకాశించిన కిరణం బర్మవత్ సాయితేజ జాదవ్.. సాయితేజ తండ్రి బర్మవత్ హరిసింగ్ ఆయన వృత్తిరీత్యా ప్రభుత్వ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు. సాయితేజ కు చిన్ననాటి నుంచి చదువుతోపాటు సమాజసేవ చేయడంలో ముందుండేవాడు. దీంతో గ్రామస్తులందరి మన్నలను పొందాడు. అంకితభావం, కరుణ, అలాగే నాయకత్వానికి సాయితేజ ఒక ఉదాహరణ. సాయి తేజ ప్రాథమిక చదువును కొత్తగూడెంలో, ఉన్నత విద్యను హైదరాబాదులో పూర్తిచేసి, ఎమ్మెస్ కోసం యూఎస్ఏ (అమెరికా) లోని సెయింట్ లూయిస్ విశ్వవిద్యాలయం చేరి ఎమ్మెస్ పూర్తిచేసాడు. అక్కడే పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ అక్కడి నుండే చాలా మంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాడు. అదే స్ఫూర్తితో అన్నా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా అతను యుఎస్ఏ నుంచే భారతదేశంలోని పేదలు, విద్యార్థులు వివిధ సామాజిక కారణాల కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నాడు. అతని నిస్వార్థత మరియు సమాజం యొక్క అభ్యున్నతి కోసం నిబద్ధత నిజంగా స్ఫూర్తిదాయకం. సాయితేజ యూఎస్ఏ లో ఇండియన్ ఓవర్ సీస్ కాంగ్రెస్ యూత్ కమిటీ సభ్యుడిగా, ఐఓసి సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ గా రాజకీయాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. అతను నిస్సందేహంగా భవిష్యత్తు లో ప్రత్యక్ష రాజకీయాలలో రావాలని తన శ్రేయోభిలాషులు, అభిమానులు, కోరుకుంటున్నారు. సాయితేజ సాధించిన విజయాలు, సమాజం పట్ల అంకితభావం ఎందరికో స్ఫూర్తి.



## దారి దోపిడీ దొంగలు

బాధితుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకులపల్లి మండల వాస్తవ్యుడు వాసాల తిరుపతి సోమవారం రాత్రి తన కారులో కొత్తగూడెం నుండి టేకులపల్లికి బయలుదేరాడు. అనిశెట్టిపల్లి లోతువాగు మధ్యలో గల ప్రధాన రహదారిలో గుర్తు తెలియని వ్యక్తి దండాలు పెడుతూ లిఫ్ట్ అడగటం జరిగిందని,పాపం పోనిలే అని కారు ఆపిన వాసాల తిరుపతిపై దొంగలు దాడిచేశారన్నారు. అప్పటికే అడవిలో కాపు కాసుకొని ముఖానికి మాస్కులు ధరించిన మరో ముగ్గురు వ్యక్తులు వచ్చి తన కళ్ళలో కారం చల్లి తన మేడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు,చేతి ఉంగరం,నగదు సుమారుగా పదివేలరూపాయలు ,మొబైల్ ఫోన్ ,కార్ తాళాలను తీసుకుని పారిపోయినట్లు తెలిపారు .సమాచారం అందుకున్న పోలిసు ఉన్నతాధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడి ఇచ్చిన పిర్యాదు మేరకు పరిశీలించినట్లు తెలుస్తుంది . ఈ దారిదోపిడి దొంగలను పట్టుకోవటానికి పోలీసులు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుసుంది .ఏదైతేనేమి దొంగలు దోరక్కుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దారిదోపిడి చేసిన నలుగురు వ్యక్తులు సోమవారం రాత్రి లోతువాగు,జయశంకర్ కాలనీలో మద్యం సేవించినట్లు వినికిడి .పూర్తీ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### -పీహెచ్సీలో ఆశాడే కార్యక్రమం నిర్వహణ

### - వైద్యాధికారి కే ప్రియాంక

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే ప్రియాంక అన్నారు. మంగళవారం ఎర్రగుంట పిహెచ్సిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో వైద్యాధికారి ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత వివరించాలని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలే శ్రేష్టం అన్నారు. వర్షాకాలం దృశ్య మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు ప్రభులే అవకాశం ఉందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు అరికట్టొచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీటిని నిలవ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, దోమల నివారణ చర్యలు చేపట్టే విధంగా ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, ఐ వెంకటేశ్వరావు, ఎస్తర్ రాణి, కృష్ణయ్య, శారారాణి, ఏఎన్ఎంలు, పల్లె దావకాన వైద్యులు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బురదమయంగా పాల్వంచ బస్టాండ్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- నిత్యం వంద లాదిమంది ప్రయాణికులతో కిట కిటలాడే పాల్వంచ టీజీ ఆర్టీసీ బస్టాండ్ బురద మయంగా మారింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా బస్టాండ్ లోపల పెద్ద ఎత్తున నీరు పేరుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గత ఏడాది చివరి నెలలో రూ 41 లక్షలతో అభివృద్ధి పనులకు అప్పటి రవాణా శాఖ మంత్రి పు వ్వాడ అజయ్ కుమార్ భూమి పూజ చేయగా ఏ మాత్రం పనులు ప్రారంభం కాలేదు. సమ్మక్క సార క్క జాతర, శ్రీరామనవమి సందర్భాల్లో మరుగుదొడ్లను మాత్రమే శుభ్రం చేయించి బస్టాండుకు రంగులు వేసి విద్యుత్ దీపాలు అమర్చారు. తప్పితే ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో ప్రయాణికులు ఆర్టీసీ అధికారులపై ఫైర్ అవుతున్నారు. బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఏర్పడిన భారీ గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అవుట్ గెట్ వద్ద పెద్ద ఎత్తున పేరుకుపోయిన బురద నీరు ప్రయాణికుల రాకపోకల కు తీవ్ర ఆటంకంగా మారింది. అధికారులు ఇప్పటికైనా బస్టాండ్ లో మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా భారీ వర్షాల కారణంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలయంగా మారాయి.



# ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**-బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి**

**-బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహారించాలి**



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ పదవ విడుత కార్యక్రమం ఈనెల 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆపరేషన్ ముస్కాన్ అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్ కు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఐఎంఏ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు. బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,విద్యాశాఖ అధికారి అన్నామని, లేబర్ డిపార్ట్మెంట్ నుండి షర్ఫుద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుమిత్రాదేవి,సాధిక్ పాషా ఐసిడిఎస్ అధికారిని శివకుమారి, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, ఎస్పైలు రమాదేవి,విజయలక్ష్మి,రవి, తిరుపతి, సోమేశ్వర్, ఏసోబు, శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విప్లవ శ్రేణులు విశ్వనాధ విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**-ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు.**



ఇల్లందుటౌన్, సూర్య(మేజర్న్యూస్)-నిత్యం కార్మికుల,ప్రజల కోసం తప్పించిన విశ్వనాథంని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఐఎఫ్ టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు ఎల్.విశ్వనాథం సంతాప సభ న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు జె. సీతారామయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం భౌతికకాయం పై పూలదండ వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాథం పేద దళిత కుటుంబంలో పుట్టి విప్లవ నాయకుడిగా ఎదిగాడని చివరి ప్రాణం వరకు విప్లవకారుడుగానే జీవించాడని కొనియాడారు.విశ్వనాథం సిద్ధాంత రాజకీయ విషయాలపై నిర్మాణ విషయాలపై విమర్శలు చేయగలిగిన దమ్మున్న కార్యకర్తని అన్నారు. విశ్వనాథం కుటుంబానికి పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సంతాప సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్,సిపిఎం జిల్లా కార్య దర్శి అన్నవరపు కనకయ్య, సిపిఐ డివిజన్ కార్యదర్శి బంధం నాగయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సింగు ఉపేందర్ రావు, సిపిఐ(ఎంఎల్)న్యూడె మోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య,ఎం.శ్రీనివాసు,ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ, టిపి టిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి సి.బాబురావు, తెలంగాణ జన సమితి నాయకులు మల్లెల రామనాథం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు సంజీవరావు, రామటెంకి అశోక్ కుమార్, కన్నయ్య, ఉమామహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. విశ్వనాథం ప్రజలకు రాజకీయ పక్షాలకు సుపరిచితుడని నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసేవాడని సింగరేణి గని కార్మికులతో పాటు కాంట్రాక్ట్ హమాలి ఆదివాసి ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండే విశ్వనాథం మరణ విప్లవోద్యమానికి తీరని లోటు అని అన్నారు. విశ్వనాథం అంతిమ యాత్ర 21 సెంటర్ నుండి రొంపేడు వరకు యాత్ర సాగింది. పార్టీ సంప్రదాయలలో అంత్యక్రియలు జరిపారు. సాదినేని వెంకటేశ్వరరావు, గౌని ఐలయ్య, జి.అనురాధ, మోకాల మురళీ కృష్ణ, మోకాళ్ళ రమేష్, యదల్ల పల్లి సత్యం, భూక్య అర్జ, కొండపల్లి శ్రీనివాసు, ఆదిలక్ష్మి, బయ్యా శారద తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుకు సీతారామ ప్రాజెక్ట్ నీటి మళ్లింపు కోసం కదం తొక్కిన అఖిలపక్షం

**- పంప్ హౌస్ లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు గుమ్మడి నరసయ్య, హరిప్రియ**





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఉమ్మడి ఖమ్మం జిల్లాను గోదావరి నీటితో సస్యశ్యామలం చేయాలన్న దృఢ సంకల్పంతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన రోల్లపాడు ప్రాజెక్టు, సీతారామ పంప్ హౌస్ లను ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, హరిప్రియ హర్సింగ్ నాయక్ లతోపాటు అఖిలపక్ష నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ రూ. 3,220 కోట్ల ప్రణాళికతో ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులకు కు గోదావరి నీళ్లు అందేలా ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘమైన ప్రణాళికలు రచించారని, దీనికి సంబంధించిన పరిపాలన అనుమతులు కూడా లభించినట్లు ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారి ఇల్లందు ప్రాంతానికి తీరని అన్యాయాన్ని తలపెట్టారని ఆమె విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య కూడా చేతకాని ఎమ్మెల్యేగా తయారయ్యారని, ఇప్పటికైనా ఆయనకు జ్ఞానోదయం కలిగి ఇల్లందు ప్రాంతానికి గోదావరి జలాలను రప్పించే ప్రయత్నం చేసి ఒక మంచి ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకోవాలని ఆమె హితోపలికారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన పంప్ హౌస్ లో ఇటీవలే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించాలని, పాలేరు, డోర్నకల్, మహబూబాద్ తదితర ప్రాంతాలకు నీళ్లు అందేలా ప్లాన్ మార్చి ఇల్లెందుకు తీరని అన్యాయం చేశారని ఆమె పేర్కొన్నారు. ఇల్లందు ప్రాంతం ఎత్తైన ప్రదేశంలో ఉందని ఆనాడు గ్లోబల్ సర్వే తేల్చిందని, ఇక్కడి నుండి నీటిని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పారే విధంగా ప్రణాళికలు పూర్తయినప్పటికీ ఈ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి స్వార్థపూరిత ఆలోచనలకు నడుం బిగించిందని విమర్శించారు. మరో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా రోల్లపాడు చెరువులోకి గోదావరి నీళ్లు వచ్చేలా ఏర్పాటులు చేసినప్పటికీ రీ ..డివిజన్ పేరుతో ఆంధ్ర ప్రాంతానికి నీళ్లను తరలించేందుకు నేటి పాలకులు చేసిన ఆలోచనను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోదావరి నీటిని ఇల్లందుకు రప్పించే వరకు అఖిలపక్ష పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. మూక మామిడి నుండి బయ్యారం చెరువు నీళ్లు తీసుకొస్తామని ప్రజలను మరో విధంగా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, సిపిఐ రైతు సంఘం నాయకులు ఏపూరి బ్రహ్మం, సిపిఐ జిల్లా పార్టీ నాయకులు దేవరకొండ శంకర్, బేతంపూడి పిసిఎస్ అధ్యక్షులు లక్కినేని సురేందర్, టిఆర్ఎస్ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మర వరప్రసాద్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్ పార్టీ నాయకులు నాయని రాజు, బుర్ర వెంకన్న, టేకులపల్లి మండల నాయకులు బోడాబాలు, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి గిన్నారపు రాజేష్, యువజన నాయకులు నెమలి నిఖిల్, ఎంపీటీసీ బాలకృష్ణ, బి శివ రవి,నాగేందర్, బంగయ్య, రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితల గనుల పరిసర ప్రాంతల యువకులకు, భూనిర్వాసితులకు, ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల పిల్లలు, ఓ.సి విస్తరణ ప్రభావిత గ్రామాలైన యువకులకు హెవీ మోటార్ డ్రైవింగ్(వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్) గా శిక్షణ ఇవ్వనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ దరఖాస్తుకై 10 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని, హెవీ గూడ్స్ వెహికల్ లైసెన్స్ నందు 3 సం.రాల అనుభవం కలిగి ఉండాలని, ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లందు ఏరియా లోని యం.వి.టి.సి కార్యాలయంలో సంబంధించిన పత్రాల జిరాక్స్ లు విద్య అర్హత,కుల ధృవీకరణ పత్రం,వయసు నిర్ధారణ, చిరునామా,హెవీ మోటార్ లైసెన్సు జోడించి ఈ నెల 10 లోపు ధరఖాస్తులు అందజేయగలరని తెలిపారు.



## వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్) – వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పేర్కొన్నారు. వనమహోత్సవంలో భాగంగా ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో వన మహోత్సవం పై కలెక్టర్ జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. 2024-2025 సంవత్సరానికి వన మహోత్సవ జిల్లా లక్ష్యం 65 లక్షల 14 వేలు కాగా లక్ష్యాలను అధిగమించేందుకు జిల్లా అధికారులు శాఖల వారిగా ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు జిల్లా లోని అటవీ శాఖ నర్సరీ నుండి మొక్కలు తీసుకొనుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించే లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తోపాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ ,చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కాలువలకు ఇరువైపులా సుబాబుల మొక్కలను నాటాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ విద్యా చందన అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ రిటైర్ మెంట్ టీచర్‌కు బెన్ఫిట్‌గా రూ2 లక్షలు ఇవ్వాలి

-సీఐటీయూ డిమాండ్.



ఇల్లందుటౌన్, సూర్య( మేజర్ న్యూస్)– తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు సిడిపిఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ కి రూ 2 లక్షలు, ఆయాకు రూ 1లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తానని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కానీ నేడు టీచర్ కు రూ 1లక్ష, ఆయాకు రూ 50 వేలు ఇస్తానని 65 ఏళ్లు నిండిన వాళ్ళు రిటైర్మెంట్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇది సరికాదని తక్షణం ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఇవ్వాలని లేని పక్షంలో సిఐటియుగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించామని తెలిపారు. ఈ సమస్యల పరిష్కరం కోసం ఈనెల 4న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నామని అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రాజెక్టు కార్యదర్శి కే మరియా కోశాధికారి ఎస్కే ఫాతిమా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అశ్వరావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు భోజనం ప్లేట్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా అధికారి, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం భోజనం ప్లేట్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలోనే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ దిశలోనే లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు దోప కుంట్ల దుర్గారావు, లయన్స్ క్లబ్ బాధ్యులు వెంకటేశ్వరరావు, కలకోట వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

-ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించాలి

-రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా




అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–వ్యవసాయం రంగంలో స్వామినాథన్ సిపార్సులు అమలు చేయాలని, ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండల రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ఏ ఏడాది కా ఏడాది సాగు వ్యయం పెరుగుతున్నా దానికి అనుగుణంగా పంటలు ధరలు పెరగకపోవడంతో రైతు దివాళా తీస్తున్నారని ఆవేదన చెందారు. రైతును ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వివిదరకాల పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనలను తక్షణమే అమలుచెయ్యాలని కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేసారు. ఈ ధర్నా లో సంఘం మండల అద్యక్ష కార్యదర్శులు తగరం జగన్నాధం, గడ్డం సత్యనారాయణ, సభ్యులు గడ్డం వెంకటేశ్వరరావు, కలపాల భద్రం, సీసం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి బాలిక మృతి





ఆళ్ళపల్లి సూర్య( మేజర్ న్యూస్)మండలపరిదిలోని అనంతోగు గ్రామానికి చెందిన జార కృష్ణయ్య శిరోమణి దంపతుల మూడవ కుమార్తె ఐశ్వర్య (11)పురుగులమందు తాగి బలవర్మణం చెందిన ఘటన అనంతోగు గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్తులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతోగు ఆశ్రమ పాఠశాలలో ఐశ్వర్య ఆరో తరగతి చదువుతున్నది హాస్టల్ కు వెళ్లడం ఇష్టం లేదని తల్లిదండ్రులకు చెప్తే బతిమిలాడి ఉదయం పంపించడం జరిగింది సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన ఐశ్వర్య హాస్టల్ కి వెళ్లడం ఇష్టం లేక తల్లిదండ్రులు ఏమంటారో అనే భయంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పరిస్థితి విశమంగా ఉండడంతోఅక్కడి 108 వాహనం ద్వారా కొత్తగూడెం తరలించారు అక్కడకు చేరుకునే లోపె బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు

## ముంపు ప్రాంతాలపై దృష్టి పెట్టాలి.

-పారిశుధ్యం పనులుచేపట్టాలి.

-పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తాం.

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– ముంపు ప్రాంతాలపై దృష్టి పెట్టాలని,పారిశుధ్యం పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో వర్షాకాలంలో దిగువ ప్రాంతాల ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షాకాలంలో పాగింగ్ స్ప్రేయింగ్ దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టి ,ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండ , ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపాలిటీ అధికారులకు ఆయన సూచించారు. నియోజకవర్గంలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నాయని తాసిల్దారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ప్రధాన సమస్య ఏదైనా ఉంటే తనకు తనకు రాతపూర్వకంగా అందజేస్తే అట్టి సమస్యను, జిల్లా కలెక్టర్, రెవిన్యూ మంత్రి, సీఎం, దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరలో పోడు భూము సమస్యలు చిన్న చిన్న లోపాలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ రివ్యూ మీటింగ్లో రెవెన్యూ ,ఎంపీడీవో ,మున్సిపాలిటీ ఎం పిడి ఓ, డిఆర్డిఏ పిడి ,తదితరులు పాల్గొన్నారు.



# పీపుల్స్ మార్చ్‌కు ఏడాది పూర్తి

**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** సకలజన తెలంగాణ,సబ్బండ వర్గాల తెలంగాణ,సకల జనహితం కోసం సామాజిక తెలంగాణ కోసం మల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టి విజయవంతగా పూర్తి చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు నేటితో ఏడాది ముగిసింది. అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టి.పి. సి .సి.ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ అడవుల నుంచి.. కొండలు, కోనలు దాటుతూ ఆదివాసీ, గిరిజన తండా వాసులను పలకరిస్తూ, నిరుపేదలను, ఆర్తులను, అన్నార్తులకు ఇందిరమ్మ రాజ్య భరోసా కల్పిస్తూ సాగిన భట్టి విక్రమార్క పాదయాత్ర నేటితో ఏడాది ముగిసిందని గుర్తు చేశారు.చేయిచేయి కలుపుతూ, మదిమదిని తాకుతూ.. ప్రజాస్వామిక తెలంగాణలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సరికొత్త చరిత్రను లిఖించిందని అన్నారు. 1360 కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో మొత్తం 36 శాసన సభ నియోజకవర్గాల్లో 26 స్థానాలు, 7 లోక్ సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసిందని తెలిపారు.కాంగ్రెస్ భావజాలం సిద్ధాంతాల కోసం పని చేసే భట్టి విక్రమార్క సృష్టించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రభంజన జయకేతనమే నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు జిల్లా ఓ .బి. సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా సేవాదళ్ ,మైనారిటీ,ఎస్సి సెల్ అద్యక్షులు సయ్యద్



గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం,నగర ఓ.బి. సి,మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, జిల్లా ఓ .బి. సి సెల్ ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా ఐ ఎన్ టి యు సి నాయకులు ఎం.డి.వై పాషా,నగర ఉపాధ్యక్షులు ఫజల్, సంపటం నరసింహారావు, బిక్షపతి రాథోడ్,మహమూద్, ముజాహిదీన్, నూకారపు వేంకటేశ్వర్లు, గడ్డం వెంకటయ్య, రజిభాయ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల అంజని కుమార్,బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, బండి నాగేశ్వరరావు, బచ్చలకూర నాగరాజు, యడవల్లి నాగరాజు,జిలాని, జయప్రకాష్, నీలవేణి , భద్రకాళి, సుజాత, జ్యోతి, చింతల ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే దేశ ప్రగతి

**కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మ హత్యలు**

**రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రైతు బాగుంటేనే దేశం ప్రగతి పథం లో పయనిస్తుందని, కాంగ్రెస్ పాలనలో మళ్ళీ రాష్ట్రంలో ఆత్మ హత్యలు పెరిగాయని బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం లోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న నామ ఆవేదన చెందారు. వెంటనే రైతు తండ్రి పెద్ద వీరయ్య తో చరవాణి లో మాట్లాడి, ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 276, 277లో గల బోజడ్ల ప్రభాకర్, వీరభద్రయ్య భూమిలో దగ్గర్లో గల చెరువు నుండి మొరం తోలించుకుంటే కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించి రైతు పొలం లో జేసీబీ లో పొక్లైన్తో తో మట్టిని చెల్లా చెదురు చేయడం దారుణమని, రైతు ఎన్ని సార్లు అధికారాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోవటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేసారు. రైతు ప్రభాకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం తో పాటు గా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు భోజడ్ల ప్రభాకర్ న్యాయం చేయమని వేడుకున్న అతని విజ్ఞప్తి పట్ల కనికరించకుండా రైతును ఇబ్బంది పెట్టి ఆత్మహత్య కు బాధ్యులైన వారి పై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిటం తో వారు ఎంతటి వారు అయినా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో లో రైతు సంక్షేమానికి కెసిఆర్ పెద్ద పీట వేశారని నామ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం

**ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం వియ్యం బంజర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఎపూరి వెంకటేశ్వరరావు మాదిగ, కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ చిరకాల కోరిక ఎస్సి ల వర్గికరణ అంశం సుప్రీంకోర్టు తీర్పు రావాల్సి ఉందని అన్నారు. జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారని తెలిపారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో జండా ఆవిష్కరణ జరపాలని అన్నారు. వరంగల్లో జరిగే మాదిగల కవాతు విజయవంతం చేయాలని



అన్నారు. ప్రతి మాదిగ బిడ్డ సైనికులుగా ఉద్యమంలో కీలకపాత్ర పోసించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హార్డ్ హార్డ్ కమిటీని, ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ న్యాయ సంహిత – బాల బాలికలు, మహిళల పై జరిగే నేరాల పై ఉక్కు పాదం

**ఖమ్మం, సూర్య ప్రతినిధి :** ఇటీవల కేంద్రం తెచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీ ఎన్ ఎస్) మహిళలకు , పిల్లలకు వ్యతిరేకంగా జరిగే నేరాలపై కొత్త అధ్యాయం. 1)ఈ చట్టం ప్రకారం లైంగిక నేరాలు ఇప్పుడు లింగ తటస్థం. దీనిని వర్మ కమిటీ తోపాటు 172వ లా కమిషన్ కూడా సిఫారసు చేసింది. ఇది లింగ భేదం లేకుండా అందరికీ సమాన రక్షణ కల్పిస్తుంది.2) అబ్బాయిలు, అమ్మాయిలు ఇద్దరూ లైంగిక దోపిడీ నుంచి రక్షణ పొందవచ్చు. పాత ఐ పీ సీ సెక్షన్ 366ఏ లోని 'మైనర్ అమ్మాయి' అనే పదం స్థానం లో ఇప్పుడు కొత్త చట్టం నిబంధన 96లో 'పిల్లలు' అను పదం చేర్చడం వల్ల 18 సంవత్సరాల లోపు ఆడ, మగ ఇద్దరికి సమాన రక్షణ వర్తిస్తుంది.3) పాత ఐ పి సి సెక్షన్ 366బి లో గల ' ఇంపోర్టేషన్ ఆఫ్ గర్ల్ ' అను పదాన్ని కొత్త చట్టం లో ' ఇంపోర్టేషన్ ఆఫ్ గర్ల్ ఆర్ బాయ్ ' అని మార్చడం ద్వారా లైంగిక కార్యకలాపాలు కోసం విదేశాల నుండి తేబడే బాలికలతో పాటు, బాలురకు రక్షణ రక్షణ కల్పిస్తుంది. 4) మహిళలు, పిల్లలపై లైంగిక నేరాలు ఎదుర్కోడానికి కొత్త చట్టం ' అఫెన్సెస్ అగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ' ను ప్రవేశ పెట్టింది. ఇది ఇప్పటికే ఉన్న రేప్, పోక్సో నిబంధనలను మరింత కట్టుదిట్టం చేస్తుంది. 5). సీ ఐ 64(1) ప్రకారం రేప్ నిందితులకు పదేళ్ల నుంచి జీవిత ఖైదుతో కఠినంగా శిక్షిస్తుంది. 6). మైనర్ బాలిక పై సామూహిక అత్యాచారం తీవ్రమైన నేరంగా పరిగణించ బడింది. వారికి జీవిత ఖైదు లేదా, మరణ శిక్ష ప్రతిపాదించ బడింది. కాగా ప్రస్తుత ఐ పి సి. ఈ మైనర్ బాలిక వయసు 12 గా ప్రతిపాదించగా ఈ కొత్త బీ యెన్ ఏస్ దానిని 18 గా మార్చి మైనర్ బాలికలకు గట్టి రక్షణ కల్పించింది. 7). పిల్లలపై నేరాలకు సంబంధించిన కఠిన శిక్షలు ప్రతిపాదించబడినది. 8) దీని ప్రకారం 18 ఏళ్ల లోపు బాల, బాలికలను పనిలో పెట్టుకున్న, పోర్నోగ్రఫీ, లైంగిక దోపిడీకి గురిచేసినా కఠిన శిక్షలు ప్రతిపాదించబడినది. 9). అలాగే, 18 ఏళ్లలోపు బాల, బాలికలను అపహరించడం తీవ్రనేరం గా పరిగణించబడింది. 10) కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన న్యాయ చట్టాలు బాల బాలికలు, మహిళల పై జరిగే నేరాల పై ఉక్కు పాదం మోపనుంది.

# గిరిజన ప్రజా హక్కులపై ఉక్కుపాదం

**దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమిద్దాం - ఎన్డీ నేత వై.ప్రకాశ్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జులై 2)మండలంలోని గిరిజన ప్రజా హక్కులపై కేంద్రంలోని బీజేపీ ఉక్కుపాదం మోపుతుందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకలు వై.ప్రకాశ్ విమర్శించారు.సింగరేణి మండలం పేరుపల్లిలో అమరజీవి దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సు వాల్ పోస్టర్లను విడుదలచేశారు. ఈసందర్భంగా వై.ప్రకాష్ మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలన, భూస్వామ్యుల దాష్టికాలు, వెట్టిచాకిరి పై జరిగిన తెలంగాణ సాయుధపోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర స్ఫూర్తిదాయకమన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటల ఫలితంగా 1/70 యాక్ట్, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం%-%2006 లాంటి అనేక హక్కులు, చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న చట్టాలను నేటి పాలకులు నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చే ఉద్దేశంతో నూతన అటవీ సంరక్షణ నియమావళి%-%2022 తీసుకవస్తుందన్నారు. కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికలను వెట్టిలోకి నెట్టివేస్తుందన్నారు. రైతులను కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల చేతిలోకి తీసుకరావటానికి బీజేపీ ప్రభుత్వం కుట్రాలు చేస్తుందన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా హక్కుల సాధనకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వంటి అమరుల వారసులుగా పోరాటాలలో ముందు భాగాల నిలబడాలని కోరారు. ఈనెల 4వ తేదినఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, వై.జానకి, అలెం గురవయ్య, చంద్రయ్య, కోటయ్య, నాగేశ్వరరావు, సంపత్, బైరమళ్ల లక్ష్మయ్య అలెం సుగుణ, మంగమ్మ, బుర్ర కోటక్క, వెంకన్న, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# విద్యార్థి వైద్యానికి సాయం

**కడు పేద విద్యార్థి ప్రాణాలు కాపాడుదాం - ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జులై 2)సింగరేణి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్న సింగరేణికి చెందిన కడు పేద రామగిరి సంపత్ ను ఐదు రోజుల క్రితం లారీ ఢీకొట్టటంతో తలకు గాయమై ఆసుపత్రిలో స్పృహలేని స్థితిలో పడి ఉన్నాడు.మెదడులో రక్తం గడ్డకట్టిందని ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు.వైద్యం చేయించటానికి తండ్రిలేడు, తల్లికి ఆర్థిక స్థోమత లేక తల్లడిల్లుతుంది. ఆపరేషన్‌కు రూ.6లక్షలు అవుతుందని వైద్యులు తెలిపారు.దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు తమ విద్యార్థి వైద్యం కోసం సాయం చేయటానికి ముందుకొచ్చి ఇప్పటికే రూ.62531 లను అధ్యాపకులకు అందజేయగా మంగళవారం మరో రూ. 40101 లను సంపత్ కుటుంబానికి అందజేసినట్లు సింగరేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌మీటకోటి సింహాచలం తెలిపారు. తమ కళాశాల ఆధ్యాపకులతో, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు అభిమానులు స్నేహితులు మండల జిల్లా ప్రజలు ఈ విద్యార్థి ఆర్థిక పరిస్థితిని చూసి ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# రైతు ఆత్మహత్య ఘటనపై మంత్రి తుమ్మల ఆరా



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బొజెడ్ల ప్రభాకర్.తన పొలం కొందరు నాశనం చేశారంటూ వారిపై పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మనస్తాపం తో సెల్ఫీ వీడియో తీసి సోమవారం సాయంత్రం ఖమ్మం సమీపంలోని చెరుకూరి వారిమామిడి తోట వద్ద ఆత్మహత్య కు పాల్పడ్డారు రైతు.ప్రభాకర్ ఆత్మహత్య ఘటన పై తీవ్రంగా స్పందించిన మంత్రి తుమ్మల ఘటన పై విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. విచారణ జరిపి తక్షణమే నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని రెవిన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రైతులు పొలం పంచాయితీల కోసం ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు గ్రామాల్లో పొలం పంచాయితీల పై ప్రత్యేక దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పాలనలో రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు

# నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**బీజేవైఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి నిరుద్యోగ సమస్యను రూపుమాపాలనిబిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా ార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నిరుద్యోగులకు సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ వెంకటేశ్వర్లు కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1: 100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని అన్నారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలనీ డీఎస్సీ పరీక్ష ప్రస్తుత తేదీలను మార్చి కొత్త తేదీలను ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వ అన్ని నియామకాల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో జాబ్ క్యాలెండర్ను వెంటనే ప్రకటించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం శ్రీహరి, మండల నాయకులు బాడీశ అర్జునరావు, టౌన్ ప్రధాన కార్యదర్శి పగడాల నాగేంద్రబాబు,మధిర టౌన్ ఉపాధ్యక్షులు మాదిరాజు సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకం లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు , నోట్స్ లు అందించాలి





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** బెస్ట్ అవైలబుల్ పథకంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు సీటు సాధించిన విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్నాయని విద్యార్థులకు ఇవ్వవలసిన దుస్తులు,పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదని పేరెంట్స్ ఆరోపించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ లకు పేరెంట్స్ కమిటీ తరఫున వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు మాతంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ, నిరు పేద కుటుంబాలను అన్ని రంగాల వెనుకబడిన తరగతుల పిల్లల్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన విధానంలో భాగంగా బెస్ట్ అవైలబుల్ లో ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థికి ప్రవేట్ పాఠశాలల్లో ప్రవేట్ స్కూల్లో ఉచిత విద్య , ఉచిత బుక్స్ పంపిణీ , ఉచిత యూనిఫాం , ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అయితే బెస్ట్ అవైలబుల్ ద్వారా విద్యార్థులకు అందజేయడం లేదన్నారు. స్కూల్ యాజమాన్యం పిల్లలు పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, పిల్లల మనోభావాలు దెబ్బ తినేలా గా అవమాన పరుస్తున్నారని విమర్శించారు. కనీసం గవర్నమెంట్ స్కూల్లో చదువుకోలేని పిల్లలనీ కూడా మా స్కూల్లో వేస్తున్నారు అని ప్రభుత్వం పైన నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఉన్నత అధికారులు మా పిల్లల బంగారం భవిష్యత్ కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ ఇనపనూరి విజయ్ , కరుణాకర్ , వడ్లకొండ వెంకన్న , మేడం సురేష్ , గుడిబండ్ల ప్రతాప్ , కష్టం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి నివాస్ ఆశ్రమంలో వితరణ కార్యక్రమం



**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ :** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో కరుణగిరి లోని జ్యోతి నివాస్ అంధ, మూగ మరియు చెవిటి బాల బాలికల ఆశ్రమం లోని 46మంది విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహకారముచే బియ్యం, బ్రెడ్స్, చాకోలెట్స్,గుడ్ డే బిస్కెట్ పాకెట్స్, జామ మరియు అరటిపండ్లను ఆశ్రమం నిర్వాహకులకు సేవా సమితి వారి పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ సేవా కార్యక్రమములో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, దేవరశెట్టి రామారావు, మోతుకూరి భద్రయ్య, కొప్పుల కోటేశ్వరావు, పెనుగొండ సాయికుమార్, దొంగరి నరసింహారావు, వంకాయల వెంకట రమణ, సూరినేటి మల్లేశం, గజ్జి సూరిబాబు,పులిపాటి సంపత్, సుంకరి పుల్లారావు, ఖాజా రవికుమార్ లతో పాటు ముకుంద ట్రస్ట్ ఛైర్మన్ శ్రీమతి సిహెచ్. రాజ్యలక్ష్మి , ఆశ్రమం నిర్వాహకులు సిస్టర్ సోఫియా,టీచర్ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డికోమరయ్య 78 వ వర్ధంతి సభను జయప్రదం చేయండి...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...** జూలై 4న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేస్తున్న దొడ్డికోమరయ్య 78వ వర్ధంతి సభ జయప్రదం చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్.ఖాసీం పిలుపునిచ్చారు. సభను విజయవంతం కోరుతూ సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వైరా డివిజన్ నాయకులు ఖాసీం నేతృత్వంలో మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. అన్నవరం, రామనరసయ్య నగర్ గ్రామాలలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఖాసీం మాట్లాడుతూ...

కడవెండి సీతారాపురం గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబంలో దొడ్డికోమరయ్య జన్మించి భూస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా ఆలోచన చేసారని ఆనాటి దొరలకు,భూస్వాముల వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడికి భూమి కావాలని అనే నినదాంతో ప్రజను చైతన్యం చేస్తున్న దొడ్డికోమరయ్యను భూస్వాముల చేత హత్యకు గురి కాబడిన సంఘటన ఈ సందర్భంగా గుర్తుచేశారు. దొరల చేతుల్లో బందీగా,గడియల వద్ద బానిసలుగా బ్రతుకుతున్న అణగారిన ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలలో సాధించుకున్న లక్షలాది ఎకరాల భూములను బలవంతంగా మళ్ళీ భూస్వాములు లాకున్నారని ఆనాటి పోరా టంలో దొడ్డికోమరయ్య తో పాటు ఎంతో మంది అమరు లైయన్నారు. అమరుల ఆశయాలు నేటికి పూర్తి స్థాయిలో నిరవేర లేదని భారతదేశంలో ఇనాం, భూదాన, బంజారా భూములను కార్పొరేట్,పెట్టుబడిదారులకు కట్టబెడితే సహించేది లేదని ఎచ్చరించారు. అమరుల ఆశయాలు సాధనకై జూలై 4 నిర్వహించే సభకు రాష్ట్ర నాయకులు హాజరౌతున్నారని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ%శీ%లో బాణోత్.కిషన్,పఠాన్ ఖాసీం ఖాన్, అంగోతు. భాష, భూక్య. శేఖర్, ఎర్రమతురు. ధసురు, తడికమల్ల. సీతయ్య, నాగులమీర పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు ఒకటిన్నర సంవత్సరాల్లో పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**











**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై 2:** సీతారామ ప్రాజెక్టు పనులు వచ్చే ఒకటిన్నర సంవత్సరాల్లో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం తిప్పిరెడ్డిగూడెం, దమ్మాయిగూడెం, బీరోలు, కూసుమంచి మండలం పోచారం, నర్సింహులగూడెం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, టన్నెల్ నిర్మాణ పనులను తనిఖీలు చేశారు. పూర్తయిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆనాడు వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రూ. 2500 కోట్ల అంచనాలతో సుమారు 2.75 లక్షల ఎకరాల సాగులోకి తేవాలని చేపట్టినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం పనులు చేపట్టి, 50 శాతం డబ్బులు ఖర్చు పెట్టగా, తదుపరి ప్రభుత్వం మారి, వచ్చిన గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో, ఆ ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి, 18 వేల కోట్లకు అంచనాలు పెంచి, 8 వేల కోట్లు ఖర్చు పెట్టినను ఒక్క ఎకరానికి నీరందించలేదన్నారు. ప్రభుత్వం రాగానే ప్రాజెక్టు పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు, మొదటి లిఫ్ట్ వెట్ రన్ చేపట్టినట్లు, రెండో లిఫ్ట్ వెట్ రన్ అతిత్వరలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి ఎన్ఎస్పి కెనాల్ వరకు ఏన్కూరు దగ్గర రూ. 100 కోట్ల అంచనాలతో లింక్ కెనాల్ చేపట్టి, 1.52 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, అనేక మైనర్ సాగునీటి వనరుల స్థిరీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు నీటి నిల్వకై జలాశయం లేనందున, వ్యవసాయానికి పనికిరాని భూమిని గుర్తించి, 10-12 టీఎంసీ నీటి నిల్వకు ప్రణాళిక చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ దిశగా అధికారులు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్నేరు నుండి ప్రతి సంవత్సరం 38-40 టీఎంసీల నీరు వృధాగా ప్రకాశం బ్యారేజి ద్వారా సముద్రంలో కలుస్తున్నట్లు, దీనికై 9.6 కి.మీ. కెనాల్ త్రవ్వి,గ్రావిటీ ద్వారా 35 టీఎంసీ ల నీరు పాలేరుకు వచ్చే అవకాశం ఉన్నట్లు నిర్ధారణ అయిందని, ఆర్థికంగా ఎంతమేర అవుతుందో ప్రణాళిక చేసి చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నట్లు, ఇంకా కొన్నిచోట్ల భూసేకరణ జరగాల్సి ఉందని, రైతులు సహకరించాలని ఆయన అన్నారు. ఎస్ఆర్ఎస్పి కి గత సంవత్సరం రైతుల నుండి భూమి తీసుకున్నగాని, నీరు ఇవ్వలేదని, ఈ సీజన్ లోనే ఎస్ఆర్ఎస్పీ ద్వారా చివరి ఎకరాకు నీరు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇర్రిగేషన్ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

- భూముల అన్యాక్రాంతాన్ని సహించం, - రైతు భరోసా, సాగు విత్తనాలపై పలు సూచనలు
- గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా
- కొత్త గా ఆరు సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు చూపాలి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి, - వివిధ శాఖల అధికారులతో
-వేర్వేరు సమీక్షల్లో మంత్రి పొంగులేటి, -ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దని ఆదేశాలు







**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మీ చెంతకొస్తారని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, జాప్యం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళ వారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. పలు సూచనలు చేయడంతో పాటు.. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందుకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.

**వివిధ శాఖల వారీగా మంత్రి పొంగులేటి సమీక్షల వివరాలు..**

**ఎంఆర్వోలతో..:** పాలేరు నియోజకవర్గం లో ఎలాంటి భూమి అన్యాక్రాంతం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ శాఖకు సంబంధించి సమీక్షలో ఎం ఆర్ ఓ లను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ధరణిలో పరిష్కారం కానివి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**విద్యుత్ శాఖ వారితో..:** ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున సాగు లే న్లు, కనెక్షన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పొంగులేటి అన్నారు. కామంచికల్, వెంకటగిరి ఏదులాపురం, నేలకొండపల్లి, కొరట్ల గూడెం సబ్స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరారు.

**వ్యవసాయ శాఖ:** రైతు భరోసా ను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి పొంగులేటి కోరారు. ప్రస్తుత సీజన్ కు సంబంధించి విత్తన కొరత లేకుండా చూడాలని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

**కార్యాలయాలు తనిఖీ చేయండి..:** తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాను తనిఖీ చేయాలని ఎంపీడీవోలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. సమస్యలు గుర్తించి.. కీలకమైనవి తన దృష్టికి తేవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయించాలని ఆదేశించారు.

**ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్..:** గ్రామాల్లో అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, గుంతల సమస్య లేకుండా చూడాలని సూచించారు.

**నీటిపారుదల శాఖ వారితో..:** సాగు కాల్వలను పరిశీలించాలని, రైతులకు ఇబ్బంది రానీయవద్దని అన్నారు. అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు..

**పాఠశాలలు సందర్శించండి..:** తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి.. లోటుపాట్లు గుర్తించాలని ఎంఈఓ లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఉపాధ్యాయుల సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, అందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని సూచించారు. అంగన్వాడీల సమస్య పరిశీలిస్తా..: 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ అంశం, రిటైర్డ్ అయ్యాక అంగన్వాడీ టీచర్లకు రూ. 2లక్షలు, ఆయాలకు రూ. లక్ష చొప్పున అందజేయాలని పలువురు అంగన్వాడీలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. కచ్చితంగా ఈ అంశాన్ని పరిశీలిస్తానని అభయమిచ్చారు.

# రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి....

-ప్రొద్దుటూరులో జరిగిన రైతు ఆత్మహత్య పై....
-భార్య ఫిర్యాదు మేరకు పది మందిపై కేసు నమోదు.
-తన కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుల ఆవేదన

**చింతకాని సూర్య మేజర్ న్యూస్....**

పొద్దుటూరు గ్రామంలో సోమవారం జరిగిన రైతు హత్యపై మృతుడు బోజడ్ల ప్రభాకర్ భార్య భోజడ్ల అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పదిమందిపై ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు మృతుడు భార్య అనురాధ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి తన భర్త మరణానికి పదిమంది కారణమని మాకు ఉన్నటువంటి ఏడెకరాల భూమిలో ఈ పదిమంది కావాలనే జెసిపి ప్రోక్లైన్లు పెట్టి మా భూమిని నాశనం చేశారు అది అధికారులకు తెలిపిన ప్రయోజనం లేకపోవడంతో తట్టుకోలేక నా భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య ఫిర్యాదు లో పేర్కొంది తల్లిదండ్రి బోదడ్ల పెద్ద వీరయ్య ఇందిరమ్మ భోజడ్ల అనురాధ కుమారుడు విద్యాభ్యాస్ కుమార్తె శ్రీజ ఉన్నారు మా కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని మృతుడి తండ్రి భార్య పిల్లలు ఆవేదన చెందినారు మూడెకరాల భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రెండు జెసిపిలు రెండు ప్రోక్లైన్ ట్రాక్టర్లతో నా భూమిని మొత్తం సర్వనాశనం చేశారంటూ సెల్ఫీ వీడియో ద్వారా రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది కుటుంబీకులు,స్థానికులు తెలిపిన వివరాలు మేరకు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన భోజడ్ల వీరభద్ర భోజట్ల ప్రభాకర్ రావులకు ఏడెకరాల పైచిలుకు భూమి ఉన్నది ఈ భూమి మొత్తం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 276,277లో ఉన్నటువంటి బోజడ్ల ప్రభాకరు, వీరభద్రం పేరు తో ఉన్న మూడు ఎకరాల పైచిలుకు భూమి ఇదే గ్రామానికికొందరు నాయుకులు, చెరువు సొసైటీ సభ్యులు నా స్వతం.. నా పేరు నా ఉన్న భూమి ని ఆక్రమించుకొని భూమి మొత్తాన్ని ప్రోక్లయిన్, జేసీపీ లు ద్వారా ట్రాక్టర్ మట్టి మొత్తం ను గాడ్ తీసి చెరువులో



రైతు భోజడ్ల ప్రభాకర్







న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్న మృతుని భార్య పిల్లలు తండ్రి

కలిపారని మృతుడు ప్రభాకర్ ఏ అధికారికి చెప్పిన స్పందించలేదని తమ యొక్క గోడని కలెక్టర్ చెప్పుకుందాం అని వెళ్లిన కానీ కలెక్టర్ లేకపోవడంతో నా భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి భార్య తెలిపింది తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుడు తండ్రి భార్య అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది మృతదేహం గ్రామానికి వచ్చేసరికి గ్రామంలో ప్రజలందరూ కుటుంబీకులు బాగున్నమంటూ శోకసముద్రంలో మునిగారు దీంతో గ్రామమంతా విషాద ఛాయాలన ుకున్నాయి పోలీస్ బలగాలు ఎలాంటి గొడవలు జరగకుండా గ్రామం అంత 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బలగాలతో మోహరించారు.

# రైతు భరోసా పథకం పై రైతుల నుండి సలహాలు, సూచనలు స్వీకరణ





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం పై అధికారులు ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ మాలోతు వాల్య నాయక్ .. హాజరైనారు. వెంకటాపురం, అయ్యవారిగూడెం , గ్రామాల్లో రైతు భరోసా పథకం పై రైతు వేదికలలో రైతుల నుండి పలు సూచన సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతు భరోసా పది ఎకరాలు ఉన్నవారికి ఇవ్వాలని రైతులు వివిధ రకాల అభిప్రాయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, అనుమాలు సాంబశివరావు, ఉపాధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు,మల్లెల లక్ష్మణరావు,డి. సామేలు,నంద్రు మోక్షం,శీలం శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, రైతులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి

## రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిపిసి, పిఎంఏఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హోల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.





# ఇక నుంచి ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ




**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులనుఈ వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాల్సిఉంటుంది.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సులేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్‌లో సంబంధింత దరఖాస్తు దారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ ఎఫ్ అప్లికేషన్‌ను ఆమోదించి చెక్ ను సిద్ధం చేస్తారు. చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్‌లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈ నెల 15 తర్వాత సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. https//cmrf.telangana.gov.in సైట్‌లో దరఖాస్తు అందుబాటులో ఉంటుంది.

# పిహెచ్సిలో ప్రసవంపై గర్భిణుల ఆసక్తి



**2 నెలల్లో 15 సాధారణ ప్రసవాలు**

**దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెరుగుతున్న సాధారణ ప్రసవాలు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** నేను రాను బిడ్డో..... సర్కారు దవాఖానకు.... అని ఓ సినీ రచయిత రాసిన పాటను ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తిరగరాస్తున్నారు.నేను పోతా సర్కారు దవాఖానకు...... అని ప్రజలుఅంటున్నారు.ప్రజలు ప్రధానంగా ఎక్కువ డబ్బులు ఖర్చు చేసేది విద్య, వైద్యంపైనే.రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండింటికి అధిక ప్రాధాన్యత నిచ్చింది.దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం పొందే వారి సంఖ్యలో రోజు రోజుకు పెరుగుతున్నది.సమగ్ర రక్షణ వ్యవస్థతో సాధారణ ప్రసవాలు పెరుగుతున్నాయి.మాతా శిశు మరణాలు తగ్గాయి.ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం..మే నుంచి జూన్ వరకు 2 నెలల్లో రిజిస్టర్ అయిన వారిలో 48 గర్భిణులు ప్రభుత్వ దవాఖానలను ఆశ్రయించగా 15 మంది సాధారణంగా ప్రసరించారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి పృథ్వీ రాజ్ నాయక్ తెలిపారు.గర్భం దాల్చిన మొదటి నెలలో సంబంధిత ప్రభుత్వ దవాఖానల్లో రిజిస్టర్ చేసుకుంటే బిడ్డ పుట్టే వరకు వైద్య సిబ్బంది పూర్తి స్థాయి బాధ్యత తీసుకుంటున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా రక్తం,ఎత్తు,బరువు తదితర పరీక్షలు నిర్వహిస్తున్నారు.రక్తం అవసరమైతే వైద్య సిబ్బందే అంబులెన్స్‌లో పై దవాఖానాలకు తీసుకెళ్లి, అందేలా చర్యలు తీసుకుంటున్నారు.తల్లీ,బిడ్డా ఆరోగ్యానికి అవసరమైన మందులను ఇస్తున్నారు.అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పౌష్టికాహార అందజేస్తున్నారు.6 నెలల నుంచి ప్రసవించే వరకు వైద్యాధికారి పర్యవేక్షిస్తున్నారు.అన్ని రకాల చర్యలతో మహిళలు సాధారణగా ప్రసవిస్తున్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం చంటి బిడ్డలకు కిట్ అందజేస్తుంది.అందులో చంటి పిల్లలకు అవసరమైన వివిధ రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి. అదే.. ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకుంటే రూ.50వేల నుంచి రూ.80వేల వరకు ఖర్చవుతుంది.దీంతో దెందుకూరు పీహెచ్సీ పరిధి గ్రామాల పేద,మధ్య తరగతి వారు గవర్నమెంట్ హాస్పిటల్స్‌నే ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ పీహెచ్‌సీలో వందశాతం సాధారణ ప్రసవాలే జరుగుతున్నాయి.డాక్టర్లు, నర్సులు వైద్యం మంచిగా అందిస్తున్నారని గర్భిణీలు చెబుతున్నారు.



### సర్కారు దవాఖానలో ఉచిత పరీక్షలు

పీహెచ్‌సీలో 57 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారు. రోగుల నుంచి నమూనాలు సేకరించి ఉచితంగా పరీక్షలు చేస్తున్నారు. మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా, డెంగీ, పూర్తిస్థాయి మూత్ర పరీక్షలు, షుగర్, ఏఎస్ఓ, సీఆర్పీ, ఆర్ఎఫ్, ఆర్పీఆర్, బ్లెడ్ పర్సంటేజీ, బ్లెడ్ గ్రూపు, సీబీపీ,తదితర పరీక్షలు స్థానిక పీహెచ్‌సీల్లో ఉచితంగా చేస్తున్నారు.ఇక్కడ చేయలేని పరీక్షల నమూనాలను రోజు టీ-హబ్ వాహనంలో ఖమ్మం పంపించి పెద్దాస్పత్రిలో చేయిస్తున్నారు.

### గర్భిణులకు వైద్య పరీక్షలు

సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకునేందుకు ఇంటింటి జ్వర సర్వే,కోవిడ్ పరీక్షలు స్థానికంగా చేస్తున్నారు. ఆశా వర్కర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. నెలసరి చెకప్ కోసం ఆశా వర్కర్లు ప్రభుత్వ వాహనాల్లో గర్భిణులను పెద్దాస్పత్రికి తీసుకెళ్లి పరీక్షల అనంతరం పైసా ఖర్చు లేకుండా ఇంటికి పంపిస్తున్నారు. ఒకసారి గర్భిణి ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే స్కానింగ్ టెస్టులు, మందులు ఇలా.. కనీసం రూ.5వేల నుంచి రూ.8వేల వరకు ఖర్చు వస్తుంది. అలాంటి వాటిని ప్రభుత్వమే భరిస్తున్నది. గర్భం దాల్చిన్నప్పటి నుంచే వారికి అన్ని రకాలుగా వైద్య సేవలు అందుతున్నాయి.

### నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 57 రకాలకు పైగా వైద్య పరీక్షలు చేస్తున్నాం.అన్నీ ఉచితంగా పేదలకు అందుబాటులో ఉన్నాయి.అన్ని సబ్ సెంటర్లలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం.మందులు పూర్తిస్థాయిలో సరఫరా అవుతున్నాయి. వ్యక్తిగత జాగ్రత్తలు, పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి – **డా.సాయి పృథ్వీ రాజ్ నాయక్, దెందుకూరు పీహెచ్సీ వైద్యులు**

# రైతులకు నష్టపరిహారం ప్రకటించి పనులు పూర్తి చేయాలి ...

**సిపిఎం పోరాటాల ఫలితమే సీతారామ సాగునీటి ప్రాజెక్టు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించి సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని, ఏన్కూరు మండల పరిధిలో సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్ కింద భూములు కోల్పోతున్న రైతులకు తగిన స్థాయిలో వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులో వర్తమాన రాజకీయాలు– ప్రస్తుత పరిస్థితులు, ప్రజా సమస్యలు అంశంపై ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఎం నాయకత్వన తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో మహాప్రస్థానం పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. మహా రైతు పాదయాత్ర దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకు కాలినడకన వేలాదిమంది రైతులతో పాదయాత్ర చేసిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఆయన గుర్తు చేశారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు పూర్తి చేయాలని ఆనాటి నుంచి నేటి వరకు పోరాడుతుంది సిపిఎం పార్టీ అని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకు చొరచూపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మతం మతోన్మాద ప్రమాదం అంశంపై రాజకీయ విభాగం జిల్లా బాధ్యులు బోడపట్ల రవీందర్ బోధించారు. దేశంలో అన్ని మతాల ముసుగులో మతోన్మాద దాడులను పెరిగిపోయాయని, మతోన్మాదాన్ని ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త అన్ని రంగాల్లో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు పార్టీ మండల కార్యదర్శి దోంతబోయిన నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ వ్యవహరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, సీనియర్ పార్టీ నాయకులు బానోతు బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు భూక్యా లచ్చు, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్ , కాలసాని సాయి, తమ్మినేని వెంకటయ్య నండూరి శ్రీనివాసరావు కూరపాటి నరసింహారావు, గుడ్ల వెంకటేశ్వర్లు, బండ్ల చిన్న జోగయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, ఏర్పుల మణి, వలపార్ల రవి, నాగరాజు, పాల్గొన్నారు.